# ‘స్థానిక’ ఎన్నికలపై గందరగోళం

- బీసీల రిజర్వేషన్లపై సందిగ్ధం
- ఇప్పటికీ కొలిక్కిరాని కులగణన
- అందని డెడికేటేడ్ కమిషన్ నివేదిక
- 50 శాతం కోటా దాటాలంటే పార్లమెంట్‌లో చట్టం చేయాల్సిందే
- అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించాలని నిర్ణయించిన రాష్ట్ర సర్కారు
- వెరసి ఎన్నికలు మరికొంత కాలం ఆలస్యమయ్యే అవకాశం

హైదరాబాద్, జనవరి 19 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో స్థానిక ఎన్నికల నిర్వహణపై గందరగోళం నెలకొన్నది. జనవరి చివరి వారంలో నోటిఫికేషన్ ఇచ్చి ఫిబ్రవరి 15లోగా సర్పంచ్ ఎన్నికల ప్రక్రియను పూర్తిచేస్తామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ ఆచరణలో మాత్రం అడుగు ముందుకుపడటం లేదు. జనవరి నెల మూడో వారం పూర్తికావస్తున్నా దానిపై స్పష్టత రావడం లేదు. రాష్ట్రంలో వివిధ కులాల జనాభా, వారి ఆర్థిక, సామాజిక పరిస్థితులు తెలుసుకునేందుకు చేపట్టిన కులగణన సర్వేకు మంత్రివర్గ ఆమోదం లభించలేదు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కేటాయింపు లక్ష్యంగా నియమించిన డెడికేటెడ్ కమిషన్ నివేదిక అందలేదు. ఈ నేపథ్యంలో స్థానిక ఎన్నికలు ఇప్పట్లో నిర్వహించే పరిస్థితులు కనిపించడం లేదు.

### ఏడాదైనా సందిగ్ధమే..

సర్పంచుల పదవీకాలం ముగిసి దాదాపు ఏడాది కావస్తున్నది. అయినప్పటికీ ఎన్నికల నిర్వహణపై ఏర్పడిన సందిగ్ధం తొలగడం లేదు. క్షేత్రస్థాయి నాయకత్వం నుంచి ఒత్తిడి పెరుగుతున్నా ప్రభుత్వం మాత్రం ఈ దిశగా చర్యలు చేపట్టడం లేదు. ముఖ్యమంత్రి, మంత్రులు త్వరలోనే ఎన్నికలంటూ తరచూ ఊదరగొడుతున్నప్పటికీ వాస్తవ పరిస్థితులు మాత్రం అందుకు విరుద్ధంగా ఉన్నాయి. 42 శాతం బీసీ కోటా కేటాయింపు, కులగణన సర్వేకు చట్టబద్ధతపై నీలినీడలు కమ్ముకున్నాయి. మరోవైపు ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతో ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత కనిపిస్తున్నదని అధికార పార్టీకి చెందిన ముఖ్య నాయకులు చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో ఎన్నికలకు వెళ్తే ఎదురుదెబ్బ తగలడం ఖాయమని లోలోన దిగులు పడుతున్నారు. దీంతో ఈ నెల 26 నుంచి రైతుభరోసా, రైతు కూలీలకు నగదు చెల్లింపు, ఇందిరమ్మ ఇండ్ల పథకం, రేషన్‌కార్డుల పంపిణీని పూర్తి చేసిన తర్వాతే ఎన్నికలకు వెళ్లాలని రాష్ట్ర కాంగ్రెస్ అధినాయకత్వం భావిస్తున్నది. ఈ నేపథ్యంలోనే క్యాడర్ నీరుగారిపోకుండా ఉండేందుకే త్వరలోనే స్థానిక ఎన్నికలంటూ ఊదరగొడుతున్నట్టు తెలుస్తున్నది.




### చట్టపరమైన చిక్కుముడులెన్నో..

రాజకీయ పరిస్థితులు ఎలా ఉన్నా ఎన్నికలకు చట్టపరమైన చిక్కుముడులు ఎదురయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా కేంద్రం అనుమతి లేకుండానే చేపట్టిన కులగణన నివేదికను బహిర్గతం చేయడం ద్వారా న్యాయపరమైన సమస్యలు ఎదురుకానున్నాయి. గతంలో బీహార్, కర్ణాటక, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల్లో చేపట్టిన కులగణన కోర్టుల్లో నిలబడలేదు. ఈ పరిస్థితుల్లో మన రాష్ట్రంలో చేపట్టిన కులగణన నివేదికను బహిర్గతం చేస్తే దానిపై ఎవరైనా కోర్టుకు వెళ్తే సర్కారుకు చుక్కెదురయ్యే అవకాశాలు ఉంటాయని న్యాయనిపుణులు చెబుతున్నారు. గతంలో వివిధ రాష్ట్రాల్లో ఎదురైన పరిస్థితులు, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులను వారు ఉదహరిస్తున్నారు.

### 42 శాతం కోటా తేల్చడం కష్టమే..

బీసీలకు స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తామని కాంగ్రెస్ ఎన్నికల ముందు హామీ ఇచ్చింది. ఇందుకోసం బీసీ కమిషన్ ఏర్పాటుతో పాటు కులగణన చేపడుతున్నామని చెప్పింది. అయితే బీసీ కమిషన్‌కు రిజర్వేషన్లు ప్రతిపాదించే అధికారం లేదని బీసీ సంఘాలు, న్యాయకోవిదుల నుంచి అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. గత్యంతరం లేని పరిస్థితుల్లో ప్రభుత్వం నవంబర్ 4న డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఈ కమిషన్ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించి వివరాలు సేకరించింది. కానీ, ఇప్పటివరకు ప్రభుత్వానికి నివేదిక అందించలేదు. అయితే ఈ కమిషన్ 42 శాతం ఇవ్వాలని ప్రతిపాదించినా ఆచరణ సాధ్యంకాదని న్యాయనిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే స్థానిక ఎన్నికల్లో 50 శాతం కోటా దాటితే కోర్టుల్లో చెల్లుబాటు కాదని పేర్కొంటున్నారు. సుప్రీంకోర్టు తీర్పు మేరకు ట్రిపుల్ టెస్ట్ పాసయ్యే అవకాశం ఎంత మాత్రం లేదంటున్నారు.

### ఆలస్యం అనివార్యం..

ఇప్పటికే ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత నెలకొనడం, మరోవైపు చట్టపరమైన చిక్కులు కొలిక్కివచ్చే అవకాశాలు లేకపోడంతో ఎన్నికలు మరింత ఆలస్యమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. రెండు వారాల్లో సర్పంచ్ ఎన్నికల ప్రక్రియను పూర్తిచేస్తామని ఎలక్షన్ కమిషన్ అధికారులు చెబుతున్నా ప్రభుత్వం మాత్రం ఇందుకు సంసిద్ధత తెలపడం లేదు. ఎందుకంటే పథకాల ఫలాలు అందకపోవడం, చట్టపరమైన ఇబ్బందుల నేపథ్యంలో కక్కలేని, మింగలేని పరిస్థితిని కాంగ్రెస్ ప్రభుత్వం ఎదుర్కొంటున్నది. ఈ వ్యవహారాలన్నీ కొలిక్కి వచ్చిన మీదటే స్థానిక ఎన్నికలు నిర్వహించనున్నట్టు తెలుస్తున్నది. ఇందుకు సుమారు మూడు, నాలుగు నెలలు పట్టే అవకాశం లేకపోలేదు.

## రాజ్యాంగ సవరణ తప్పనిసరి..

ఒకవేళ స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతం కోటాకు మించి రిజర్వేషన్లు ఇవ్వాలంటే రాజ్యాంగ సవరణ తప్పనిసరని న్యాయకోవిదులు చెబుతున్నారు. మరి కేంద్రం అందుకు అనుమతిస్తుందా? అనే విషయంలో అనేక అనుమానాలు ఉన్నాయి. ఎందుకంటే ఒక రాష్ట్రానికి అనుమతి ఇస్తే దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి ఇదే డిమాండ్ వచ్చే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో చట్ట సవరణకు అంగీకరించే పరిస్థితులు ఎంత మాత్రం కనిపించడం లేదు. ఒకవేళ బీసీ రిజర్వేషన్లు లేకుండానే ఎన్నికలకు వెళ్తే ఆయా వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. మరోవైపు బీసీ వర్గానికి చెందిన మంత్రులు సైతం ఇందుకు ఒప్పుకొనే అవకాశాలు కపిపించడం లేదు.



మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం వంతడపలలో పంచాయతీ కార్యదర్శిని నిలదీస్తున్న గ్రామస్తులు

# దరఖాస్తులు 300.. అర్హులు 40 మందే!

- తప్పుల తడకగా రేషన్‌కార్డు లబ్ధిదారుల జాబితా
- కార్యదర్శిని నిలదీసిన కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు

నర్సింహులపేట, జనవరి 19 : కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన రేషన్‌కార్డుల జాబితా ప్రజలను గందరగోళంలో పడేసింది. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు రేషన్ కార్డునే ప్రామాణికం చేయడంతో కులగణనలో ప్రతిఒక్కరూ కొత్త రేషన్ కార్డు, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు కోసం పేర్లను నమోదు చేయించుకున్నారు. సర్వేలో రాయించుకున్న వారి పేర్లు జాబితాలో రాకపోగా, అనర్హులకు పేర్లు ఉండడంతో గందరగోళ పరిస్థితి నెలకొన్నది. మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం వంతడపల గ్రామంలో ఆదివారం గ్రామ కార్యదర్శి రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసాలో వచ్చిన పేర్లను చదివి వినిపించారు. అనర్హుల పేర్లు జాబితాలో ఉండడంతో గ్రామస్తులు ఆందోళనకు దిగారు. కులగణన సమయంలో హైదరాబాద్, ఇతర ప్రాంతాల్లో ఉంటున్న వాళ్లు కూడా గ్రామానికి వచ్చి తమకు రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు కావాలని సర్వేలో నమోదు చేయించుకున్నారు. గ్రామం నుంచి 300 నుంచి 400 మంది రేషన్ కార్డుల కోసం సర్వేలో నమోదు చేసుకోగా, కేవలం 40 మంది పేర్లు మాత్రమే రావడమేంటని కార్యదర్శిని ప్రశ్నించారు. జాబితాలో అర్హుల పేర్లు లేకుండా, తాత్కాలికంగా నివాసముంటున్న వివిధ రాష్ట్రాలకు చెందిన వారి పేర్లు, అనర్హుల పేర్లు రావడంతో గొడవలు మొదలయ్యాయి. లిస్టులో పేర్లు లేని వారంతా గ్రామపంచాయతీ వద్దకు వెళ్లి తమ పేర్లు ఎలా తొలగించారని ఆగ్రహం వ్యక్తంచేశారు. తమ పేర్లు అర్హుల జాబితాలో చేర్చకపోతే ఆందోళనకు దిగాల్సి వస్తుందంటూ హెచ్చరిస్తున్నారు.

### లిస్టులో నా పేరు లేదు



కులగణన సమయంలో అధికారులు మా ఇంటికి వచ్చారు. రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న. మా ఇంటికి రెండు ప్రజాపాలన స్టిక్కర్లు పెట్టారు. తీరా ఇప్పుడు చూస్తే నాపేరు లిస్టులో లేదు. అధికారుల తప్పిదం వల్ల నాకు రేషన్ కార్డు లేకుండాపోయింది. మరోసారి రేషన్ కార్డుకు దరఖాస్తు చేసుకోమంటున్నారు. ఎన్నిసార్లు దరఖాస్తు చేసుకోవాలి. తప్పులు చేసిన అధికారులపై చర్య తీసుకోవాలి.

**- కమటం వెంకన్న, వంతడపల, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు**

### ఉద్యోగస్థుల పేర్లున్నాయి



మా గ్రామంలో రేషన్‌కార్డు కోసం 300 మంది అర్హులు దరఖాస్తు చేసుకున్నారు. కానీ, ప్రభుత్వం విడుదల చేసిన జాబితాలో మాత్రం 40 పేర్లు మాత్రమే ఉన్నాయి. ఇందులో కార్డు ఉన్నవారు, ఉద్యోగం ఉన్నవారి పేర్లు ఉన్నాయి. వ్యవసాయం ఉన్న వారి పేర్లు ఆత్మీయ భరోసాలో చేర్చారు. అర్హులైన వారికి రేషన్‌కార్డులు, ఆత్మీయ భరోసా అందించే విధంగా చూడాలి.

**- వెలిశాల యాకయ్య, వంతడపల**

# దైవ దర్శనానికి వెళ్తున్న వాహనం బోల్తా

- డీసీఎంలో 80 మంది ప్రయాణం ఒకరి మృతి.. 40 మందికి గాయాలు
- రిమ్స్, ఉట్నూర్ దవాఖానల్లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులు



మాల్కుగూడ మూలమలుపు వద్ద బోల్తా పడ్డ డీసీఎం వాహనం

నార్నూర్/ఇంద్రవెల్లి/ఎదులాపురం, జనవరి 19 : ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండలం సూర్యగూడకు చెందిన ఆదివాసులు 80 మంది వరకు మహారాష్ట్రలోని జంగుబాయి దర్శనానికి ఆదివారం డీసీఎం వాహనంలో బయలుదేరారు. నార్నూర్ మండలంలోని మాల్కుగూడ మూలమలుపు వద్ద వాహనం అదుపుతప్పి బోల్తాపడింది. ఈ ఘటనలో 40 మందికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను తొమ్మిది అంబులెన్స్‌లు, ప్రైవేటు వాహనాల్లో నార్నూర్ సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. 15 మంది పరిస్థితి విషమంగా ఉండడంతో ఉట్నూర్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అందులోనుంచి కొందరి పరిస్థితి మరింత విషయమంగా ఉండడంతో రిమ్స్‌కు తీసుకెళ్లారు. రిమ్స్‌లో కుమ్ర మల్కు, కుమ్మర రాంబాయి, మేస్రం నాని, కుమ్రం భీంరావు, జంగుబాయిలు చికిత్స పొందుతున్నారు. ఇందులో కుమ్ర మల్కు(61) తలకు తీవ్ర గాయం కావడంతో చికిత్స పొందుతూ మృతి చెందింది.

## చద్మల్‌తండాలో నకిలీ నోట్ల కలకలం



గాంధారి, జనవరి 19: కామారెడ్డి జిల్లా గాంధారి మండలం చద్మల్‌తండాలో నకిలీ 500 నోట్లు కలకలం రేపిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. చద్మల్‌తండాలో ప్రతి సంవత్సరం సంక్రాంతి సందర్భంగా లక్ష్మమ్మ ఆలయ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తారు. ఆలయ అభివృద్ధికి భక్తులు పెద్ద మొత్తంలో కానుకలు, విరాళాలు సమర్పిస్తారు. ఆ డబ్బులను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తండాలో అవసరం ఉన్న వారికి వడ్డీకి ఇస్తారు. కమిటీలోని ఓ బాధ్యుడు ఉత్సవాల అనంతరం వడ్డీకి ఇచ్చి, తిరిగి జాతర సందర్భంగా వాటిని తీసుకుంటాడు. రూ.కోటి వరకు ఆలయ డబ్బులు ఉన్నట్లు సమాచారం. ఈ ఏడాది కూడా జాతర అనంతరం డబ్బులను తండాలో అవసరం ఉన్న పలువురికి వడ్డీకి ఇచ్చారు. కాగా ఇందులో ప్రతి ఐదు వందల నోట్ల కట్టలో నాలుగు నకిలీ నోట్లు ఉన్నట్లు కొందరు గుర్తించారు. ఈ విషయమై బాధితులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్టు సమాచారం. తండాలోని పలువురిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్టు తెలిసింది.



కళారత్న పురస్కారం అందుకుంటున్న చిందు యక్షగాన కళాకారుడు గడ్డం రామచంద్రు

## మల్లంపేట కళాకారుడికి కళారత్న బిరుదు పురస్కారం

కోటపల్లి, జనవరి 19 : కోటపల్లి మండలం మల్లంపేట గ్రామానికి చెందిన చిందు యక్షగాన కళాకారుడు గడ్డం రామచంద్రుకు జాతీయ స్థాయి సంక్రాంతి పురస్కారాల సందర్భంగా కళారత్న బిరుదును ప్రదానం చేశారు. కరీంనగర్‌లోని శ్రీ ఆర్యాణి సకల కళావేదికలో జరిగిన కార్యక్రమంలో ఈ బిరుదును ప్రదానం చేయడంతో పాటు స్వర్ణ కంకణం అందచేశారు.

### సింగరేణి కార్మికులకు సొంతింటి

## పథకాన్ని అమలు చేయాలి

మంచిర్యాలటౌన్, జనవరి 19 : సింగరేణి కార్మికుల సొంతింటి పథకాన్ని అమలు చేయాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ నిలబెట్టుకోవాలని కోరుతూ ఆదివారం మంచిర్యాల ఎమ్మెల్యే పీఎస్సార్‌కు సీఐటీయూ నాయకులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్(సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి మాట్లాడుతూ సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కార్మికులు, ఉద్యోగులు రిటైర్‌మెంట్ అయ్యాక సొంతిళ్లు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కూడా సింగరేణి కార్మికులకు సొంతింటి పథకాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చిందని తెలిపారు. వెంటనే ప్రభుత్వం సింగరేణి కార్మికులకు సొంతింటి పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్‌కుమార్, యూనియన్ శ్రీరాంపూర్ డివిజన్ అధ్యక్షుడు గూళ్ల బాలాజీ, వెంగళ శ్రీనివాస్, కస్తూరి చంద్రశేఖర్, మేడిపల్లి శ్రీను, రాజేందర్, సురేశ్, జీవన్, రాజమౌళి, శైల శ్రీనివాస్, శ్రీధర్, నరేశ్, లక్ష్మణ్, తిరుపతి, సుధాకర్, నరహరి, రాజగోపాల్, సదానందం, వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు .



రిమ్స్‌లో బాధితులను పరామర్శిస్తున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

## క్షతగాత్రులను పరామర్శించిన ఎమ్మెల్యే

ఎదులాపురం, జనవరి 19 : నార్నూర్ మండలంలోని మాలేబోరిగా వద్ద ఐచర్ వాహనం బోల్తా పడిన ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను ఆదివారం రాత్రి ఆదిలాబాద్ రిమ్స్‌లో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పరామర్శించారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్‌కు సూచించారు. గాయపడిన వారికి తక్షణ సాయం అందజేశారు.

# జ్యోతిబా ఫూలేకు భారతరత్న ఇవ్వాలి



సింగరేణి బీసీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశంలో పాల్గొన్న నాయకులు, అధికారులు

సీసీసీ నస్పూర్, జనవరి 19: జ్యోతిరావు పూలేకి భారతరత్న ఇవ్వాలని సింగరేణి బీసీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రథమ మహాసభ సీసీసీ టౌన్‌షిప్‌లోని సింగరేణి ఆఫీసర్స్ క్లబ్‌లో జరిగింది. ఈ సందర్భంగా బీసీ ఉద్యోగుల సంఘం నాయకులు మాట్లాడుతూ సింగరేణిలో యాక్టింగ్ బేస్డ్ ప్రమోషన్లలో రోస్టర్ విధానం ప్రకారం రిజర్వేషన్లు, రూల్ ఆఫ్ రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. జ్యోతిరావు పూలే జన్మదిన వేడుకలను యాజమాన్యం అధికారికంగా నిర్వహించాలన్నారు. జనాభా ప్రాతిపదికన 60శాతం రిజర్వేషన్ కల్పించాలని, బీసీలను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదగడానికి చట్టసభల్లో బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు. సింగరేణి యాజమాన్యం 11 ఏరియాల్లో బీసీ లైజనింగ్ అధికారితో పాటు కార్యాలయాలు ఏర్పాటు చేయాలని, జీఎం కార్యాలయంలో జ్యోతిరావుపూలే విగ్రహాలు ఏర్పాటు చేయాలన్నారు. శ్రీరాంపూర్ ప్రగతి స్టేడియానికి పూలే పేరు పెట్టాలన్నారు. ఈ మహాసభకు నాయకులు ముస్కె సమ్మయ్య, పేరం రమేశ్, పెట్టం లక్ష్మణ్, నాగేశ్వర్‌రావు, చిలక శ్రీనివాస్, హరిశంకర్‌రావు, బాజీసైదా, జెట్టి శంకర్‌రావు, ఎస్వోటుజీఎం సత్యనారాయణ, డీజీఎం పర్సనల్ అరవిందరావు, ఏజెంట్ రాజేందర్, ఎస్సీ లైజనింగ్ అధికారి కిరణ్‌కుమార్, పర్సనల్ మేనేజర్ రాజేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



జైపూర్ ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న హెచ్‌ఎంఎస్ నాయకులు

### యాజమాన్యం మేకపోతు

## గాంభీర్యం ప్రదర్శిస్తుంది

**జైపూర్‌లో హెచ్‌ఎంఎస్ ఎస్‌ఆర్పీ ఏరియా ఉపాధ్యక్షుడు సారయ్య**

జైపూర్, జనవరి 19: ఎస్టీపీపీ కాంట్రాక్టు కార్మికులు ఈ నెల 18న చేపట్టిన ఒక్కరోజు టోకెన్ సమ్మె విజయవంతమైందని హెచ్‌ఎంఎస్ ఎస్‌ఆర్పీ ఏరియా ఉపాధ్యక్షుడు కాంట్రాక్టు కార్మిక సంఘం నాయకులు తిప్పారపు సారయ్య పేర్కొన్నారు. ఆదివారం జైపూర్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంట్రాక్టు కార్మికుల దీర్ఘకాలిక సమస్యలపై ఒక్క రోజు టోకెన్ సమ్మె పూర్తి విజయవంతం కాగా యాజమాన్యం తప్పుడు ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. సమ్మెతో ఎస్టీపీపీలో పనులు ఎక్కడికక్కడ నిలిచి పోగా యాజమాన్యం మాత్రం మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తూ సీఐఎస్ఎఫ్ జవాన్లచే కార్మికులను ఇబ్బందులకు గురిచేయించినట్లు పేర్కొన్నారు. కార్మికులు 100 శాతం సమ్మెలో పాల్గొన్నప్పటికీ సమ్మె విఫలమైందని విద్యుత్ ఉత్పత్తికి విఘాతం కలుగలేదని ప్రకటించడం హాస్యాస్పదమన్నారు. ఇప్పటికైనా సమస్యలు పరిష్కరించలేదంటే నిరవధిక సమ్మె చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీపీపీ కాంట్రాక్టు కార్మికసంఘం నాయకులు విక్రం, సాయికృష్ణారెడ్డి, ప్రదీప్‌రెడ్డి, చిప్పకుర్తి సంపత్, నవీన్‌చారీ, సంతోష్, సత్యనారాయణ చారి పాల్గొన్నారు.

## అట్టహాసంగా గల్లీ క్రికెట్ పోటీలు

నిర్మల్ చైన్‌గేట్, జనవరి 19: నిర్మల్‌లోని మహాలక్ష్మి గ్రౌండ్‌లో సాదం గంగారాం, కోర్తికంటి వంశీకృష్ణ జ్ఞాపకార్థం కౌన్సిలర్ సాదం స్వప్న, అరవింద్ ఆధ్వర్యంలో నాయుడువాడ గల్లీ క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం నిర్వహించారు. ఈ పోటీలో గాడ్సే టీం సావర్కర్ టీంపై ఘన విజయం సాధించింది. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ టోర్నమెంట్‌లో గల్లీ పెద్దలు, యువకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



కార్మిక కుటుంబాలతో మాట్లాడుతున్న సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి


## కార్మిక కాలనీల్లో సమస్యలు పరిష్కరించాలి

సీసీసీ నస్పూర్, జనవరి 19: సింగరేణి కార్మికుల కాలనీల్లో సమస్యలను యాజమాన్యం వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం నస్పూర్‌కాలనీలో సీఐటీయూ నాయకులు సింగరేణి క్వార్టర్లను పరిశీలించారు. కాలనీలో తిరుగుతూ కార్మిక కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు పలు సమస్యలను నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. వర్షాకాలంలో మురుగు నీరంతా ఇళ్లలోకి చేరుతుందని, తాగునీరు అపరిశుభ్రంగా ఉంటుందని తెలిపారు. కార్మిక కాలనీల్లో గతంలో అధికారి పర్యటించి సమస్యలు పరిష్కరించేవారని ప్రస్తుతం ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. కార్మికులకు సొంతింటి పథకంలో భాగంగా ఎవరి క్వార్టర్లను వారికే ఇవ్వాలని తాము డిమాండ్ చేస్తున్నట్లు చెప్పారు. దీనిపై గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు యాజమాన్యంతో మాట్లాడి ఒప్పించాలన్నారు. నాయకులు శ్రీనివాస్, చంద్రశేఖర్, శ్రీనివాస్, ఆరేపల్లి రాజమౌళి, నరహరి, ఖాదర్ పాషా, రాజగోపాల్, సదానందం, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.


WATCH & ENJOY RELOADED VERSION IN THEATRES

మల్టిప్లెక్స్ టికెట్ ధర : 295/- 150/-, 350/- 200/-

సింగిల్ స్క్రీన్స్ టికెట్ ధర : 112/-, 90/-, 55/-,




సంధ్య 70 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 10.00,2.00,6.00,10.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

MYTHRI THEATRES విమల్ 70 - బాలానగర్ 8.00AM 64 Channel Dolby Atmos 4k Laser Projection Centrally Air Conditiond
MYTHRI THEATRES రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 10.45,2.45

PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి
PVR గలేరియా - పంజాగుట్ట
PVR పివిఆర్ - ఎర్రమంజిల్
PVR పివిఆర్ - మూసారంబాగ్
PVR ఐకాన్ - హైటెక్ సిటీ
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్
MIRAJ మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్
MIRAJ మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్
MIRAJ మీరజ్ సినిమాస్ - చందానగర్
Cinépolis లూలూ మాల్ - కూకట్‌పల్లి
Cinépolis CCPL - మల్కాజ్‌గిరి
Cinépolis డి.ఎల్.ఎఫ్ - ఉప్పల్
Cinépolis టిఎన్ఆర్ ఎ/సి - కొంపల్లి
AMR ఎఎంఆర్ - మౌలాలి
AMB ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి
AAA ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్
MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్
MOVIETIME స్కైమాల్ - సనత్‌నగర్
MOVIETIME యస్ఎల్‌టి - గచ్చిబౌలి
TIVOLI టివోలి - సికింద్రాబాద్
APARNA అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల

పివిఆర్‌యస్2 - వరంగల్
MYTHRI THEATRES శ్రీకృష్ణ - మహబూబ్‌నగర్
MYTHRI THEATRES కెపియస్ (ఆదిత్య) - ఖమ్మం 11.00AM
సియస్ గెలాక్సీ ఎ/సి - ఖమ్మం
శ్రీసాయిరాం ఎ/సి - ఖమ్మం
MYTHRI THEATRES వెంకటేశ్వర - కరీంనగర్ 11.00AM
నటరాజ్ ఎ/సి - నిజామాబాద్
పివిఆర్ వేణు - నిజామాబాద్
వెంకటేశ్వర - మంచిర్యాల
వెంకటరమణ - సిరిపూర్‌కాగజ్‌నగర్
కమల 70 ఎ/సి - భైంసా
శాంతి 70 ఎ/సి - మరిపెడ
రంగ ఎ/సి - కోదాడ
దర్శన్ 70 ఎ/సి - కామారెడ్డి

హిందీ వెర్షన్
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
Cinépolis సుధ - శాలిబండ
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్
INOX సత్యనెక్లిస్ మాల్స్ ఎ/సి - కవాడిగూడ

MYTHRI MOVIE DISTRIBUTORS LLP